# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 10 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6


## మహిళల భద్రతకై షీ టీం బృందాలు

జిల్లాలో మరింత పటిష్టమైన షీ టీం బృందం

మహిళలు చిన్నారుల సమస్య లపై షీ టీం అదిలాబాద్

8712 659953 నంబర్ ను సంప్రదిం చండి

మహిళలపై, చిన్నారులపై వే ధింపులు, సోషల్ మీడియా వే ధింపులు, ఈవ్ టీజింగ్,

పని ప్రదేశాలలో వేధింపులపై ఆది లాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించండి

ఆదిలాబాద్ షీ టీం తో సమీక్ష సమావేశం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

4

# సన్న బియ్యం పేదలకు వరం

రాష్ట్రంలోనే అదిలాబాద్ జిల్లా లో 9 రోజుల్లో 70 శాతం సన్న బియ్యం పంపిణీ

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీ తో పేద ప్రజలకు లబ్ది చేకూరుతుంద ని, ఇది పేదలకు ఒక వరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. బుధవారం తలమడుగు మండలం ఝరి గ్రామం లోని ఓ ఇంటిలో ఉపేందర్ యాద వ్, కౌసల్య బాయి ఇంటిలో కు టుంబ సభ్యులతో కలసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు క లెక్టర్ శ్యామలా దేవి భోజనం చేశారు. కుటుంబ సభ్యులను కలెక్టర్ సన్న బియ్యం గురించి బియ్యం ఎలా ఉన్నాయి, అ న్నం రుచికరంగా ఉందా అడిగి తెలుసుకున్నారు.సన్నబియ్యం పంపిణీ తో మా కుటుంబం సం తోషంగా ఉందని, అన్నం రుచి కరంగా ఉందని, బియ్యంచాలా బాగున్నాయని , సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎం తో మేలు చేస్తుందని తెలిపా రు. కడుపునిండా భోజనం చే స్తున్నామని, ఎంతో మంది ని రుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతున్నదని, సన్న బియ్యం లభించడం మా అదృ ష్టంగా భావిస్తున్నామని తెలి పారు.అధిక డబ్బులు వెచ్చిం చి బియ్యాన్ని బయట కొనుగో లు చేయకుండా ఆర్థిక వెసులు బాటు కలుగుతుందని తెలిపా రు. ఈ పథకాన్ని అమలు చేసి న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపా రు. జిల్లాలో 356 రేషన్ షాపు లకు గాను 6 లక్షల 32 వేల రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారు లకు సన్న బియ్యం పంపిణీ జి ల్లాలో సమర్ధవంతంగా అమ లు చేయడం జరుగుతుందనీ, ఏప్రిల్ 1వ తేదిన ప్రారంభించి ఈ రోజు వరకు ఇప్పటి వరకు తొమ్మిది రోజులలో 70 శాతం సన్న బియ్యం పంపిణీ చేయ డం జరిగిందని తెలిపారు. మొ త్తం జిల్లా వ్యాప్తంగా 4127 మెట్రిక్ టన్నుల బియ్యం, అద నంగా కొత్తగా 14,322 మంది చేరడం జరిగిందనీ ఆన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధి కారి వాజిద్, సివిల్ సప్లై మేనే జర్ సుధా, ఎమ్మార్వో రాజ్ మోహన్, డి ఆర్ డి ఓ రవింద ర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో మెసేజ్ యువర్ ఎస్పి

## కార్యక్రమం ప్రారంభం

ఎలాంటి సమస్యలు ఉన్నా, సమాచారం అందించాలన్నా

వా ట్సప్ ద్వారా సంప్రదించండి

సంప్రదించవలసిన వాట్సప్ నెంబర్ 8712659973

ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలైనా, సంఘ వ్యతిరేక కా ర్యకలాపాలైనా సమాచారం అందించవచ్చు.

సమాచారం అందించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచబడతాయి.

నేరుగా ఫిర్యాదు చేయలేని వా రు, సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు వాట్సప్ మెసేజ్ రూపం లో ఫిర్యాదు చేయండి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ఫోన్ వినియోగం యువత చే తుల్లోకి మరింత అందు బాటు లోకి రావడం వల్ల, జిల్లా అధి కారులను సులువుగా సంప్రదిం చాలని, వినూత్న ఆలోచనతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రజలకు మరింత చే రువ కావాలనే ఉద్దేశంతో మె సేజ్ యువర్ ఎస్పి పేరుతో నూతన కార్యక్రమాన్ని ప్రారం భించారు. శాంతి భద్రతల పరి రక్షణ నే ధ్యేయంగా, జిల్లా ప్రజ లకు ..మిగతా 2లో




## ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకే యాత్ర

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. హక్కులను కాపాడుకుందాం

దశాబ్ద కాలంగా ప్రమాదంలో రాజ్యాంగం.. కేంద్ర ప్రభుత్వ ఒంటెద్దు పోకడలు

ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం.. మోడీకి హటావో దేశ్కో బచావో

దేశాన్ని గుప్పిట గుత్తాధిపత్యంతో అనాలోచిత నిర్ణయాలు

బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి

3

వాటర్ షెడ్ యాత్ర

## మొబైల్ వాహనం ప్రారంభం

శివాలయంలో ప్రత్యేక పూజలు

చెక్ డ్యాం నిర్మాణం కొరకు భూమి పూజ

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

3





# బాసరలో అక్షరం వర్సెస్ బీజాక్షరం

**బీజాక్షరం వద్దు అక్షరాభ్యాసమే ముద్దు అంటున్నగ్రామస్తులు**

**బాసర ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** బాసర లోని వేద భారతి పీఠం వరుస ఘటన లపై గ్రామస్తులు సీరియస్. ఎన్నో ఏండ్ల నుండి వేద వ్యాసుడు నెలకొల్పిన అమ్మవారి క్షేత్రాన్ని బీజాక్షరం పేరుతో బాసర పుణ్యక్షేత్రంను అపవిత్రం చేస్తున్నారని ఆవేదన వ్యక్త%శీ% పరచిన గ్రామస్తులు.... విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తు,లోహిత్( 13) అనే విద్యార్థి పై హత్యాయత్నం ఘటన మరువక ముందే మణికంఠ (16) అనే విద్యార్థి మృతి పై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసిన గ్రామస్తులు.. వేద భారతి పాఠశాల నిర్వాహకులపై హత్య కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు గ్రామస్తులు

# ఆదిలాబాద్‌లో మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమం ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి...**

మరింత వేగవంతమైన పారదర్శకమైన సేవలను అం దించాలని ఈ మెసేజ్ యు వర్ ఎస్పి కార్యక్రమం ప్రారం భించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తం గా ఉన్న ప్రజలు, సుదూర ప్రాం తాలలో ఉన్న ప్రజలు, ఎలాం టి సమస్యలున్న, ఎలాంటి స మాచారాన్ని అందించాలన్న జిల్లా ఎస్పీకి నేరుగా సమాచా రాన్ని అందించవచ్చు. సమా చారాన్ని అందించవలసిన ప ద్ధతి మీరు మీ వాట్సాప్ ద్వా రా జిల్లా పోలీసు వాట్సప్ నం బర్ 8712659973 కు సంప్ర దించాలని తెలిపారు. సమస్య లపై పూర్తి వివరాలను రాసి వా ట్సాప్ ద్వారా తెలియజేయాల న్నారు. లేదా జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జ రిగిన సంఘవిద్రోహ కార్యకలా పాలు నిర్వహించిన సమాచా రం మీకు అందించాలనిపిస్తే ఈ నెంబర్ కి వాట్సాప్ ద్వారా మెసేజ్ చేయాలని సూచించా రు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉం చబడతాయని సూచించారు. వేగవంతమైన పరిష్కారాల కోసం ఈ వాట్సాప్ సేవలు తన పర్యవేక్షణలోనే ఉంటుం దని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కంది మౌనా శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ పాదయాత్ర

**పిప్పర్ వాడలోపెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** సీయం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తె లంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనా క్షి నటరాజన్, ఆదిలాబాద్ అ సెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఆదేశాలతో ఆదిలాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా జైబా పు, జైభీం, జై సంవిధాన్ నినా దాలతో పల్లెలు మార్మోగుతు న్నాయి. బుధవారం కంది శ్రీని వాస రెడ్డి సతీమణి కంది మౌ నాశ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో భోరజ్ మండలం పిప్పర్ వాడ లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయా త్ర చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేం దుకు ప్రయత్నిస్తోందని దీన్ని అందరూ అడ్డుకోవాలని కంది మౌనా శ్రీనివాస రెడ్డి అన్నారు. రాజ్యంగా పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జైబా పు, జైభీం, జై సంవిధాన్ అభి యాన్ తో కార్యక్రమాలు చేప డుతున్నట్టు ఆమె వివరించా రు.పేదల బడుగు బలహీన వ ర్గాల కోసం ఎంతో కష్టపడి త యారు చేసిన రాజ్యాంగాన్ని మారుస్తామంటే ఎవరూ అంగీ కరించరన్నారు. దేశ సమగ్రత కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీ కి ప్రజలంతా తమ మద్దతు తె లపాలని కోరారు. గ్రామంలోని ఇంటింటికి జైబాపు, జైభీం ,జై సంవిధాన్ నినాదాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమం లో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, తాజా మాజీ ఎంపీటీసీ ముడుపు ప్ర శాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ స ర్సన్ వెంకట్ రెడ్డి, గ్రామ నాయ కులు గడ్డం కిష్టా రెడ్డి, కుంట ఉష రెడ్డి,నాయకులు బూ ర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, ముక్కెర సంతోష్, ఎల్మ రామ్ రెడ్డి, మహిళా నాయకురాలు దేశెట్టి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# భవితకు బాటసారులే కాదు భరోసా లోను ముందంజ

**ఉదారత చాటుకున్న ఉపాధ్యాయులు**

**అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం**

**కన్నీళ్లు కట్టుబట్టలతో విద్యార్థి కుటుంబం**

**పాఠశాలవిద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం**

**కౌట బి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఘనత**



**బోథ్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని కౌఠ బి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న అజాడే గాయత్రి అనే విద్యార్థిని కుటుంబానికి బుధవారం ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఒకసారి వివరాల్లోకి వెళితే ఇటీవల మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన అజిడే గంభీర్ ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి సర్వస్వం కూలిపోయి కట్టుబట్టలతో మిగిలిపోయారు. బాధిత కుటుంబానికి చెందిన విద్యార్థిని గాయత్రి అదే పాఠశాలలో చదువుతున్నారు. దీంతో విద్యార్థిని కుటుంబానికి సహాయంగా పాఠశాల తరపున 11 వేల రూపాయలను చిరు ఆర్థిక చేయూతను అందించి తమ పెద్ద మనసును చాటుకున్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుటలో మార్గదర్శకులే కాకుండా భరోసా కల్పించుటలోనూ మంచి మానవత్వం ఉన్న ఉపాధ్యాయులుగా నిలిచిపోయారు. అలాగే ఉపాధ్యాయుల ఆర్థిక చేయుతకు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం గ్రామ మాజీ సర్పంచ్ జగదీష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ పట్టణ క్రియాశీల సభ్యుల సమావేశం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పులగంతిరుపతి విచ్చేశారు. వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ మన భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు అలాగే నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేశారు. ఒక్క భారతీయ జనతా పార్టీతోనే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని అన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో స్తానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ద్యేయంగా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి స్తానిక సమస్యల పై కార్యక్రమాలు చేస్తూ ప్రతీ నాయకుడూ కార్యకర్త కృషి చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రవణ్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల ఎస్సీ మోర్చా కార్యదర్శి కోడి సురేష్ సీనియర్ నాయకులు వడ్నాల స్వామి జిదుల రాములు రాధా ఏల్పుల రాజయ్య గంపల చంద్రమౌళి పట్టణ కార్యదర్శి సల్లం సుమలత బూత్ నాయకులు గర్రెపల్లి రాకేష్ చింతకింది లావణ్య ఎర్రోజు శ్రీనివాస్ తోటపల్లి ఓం సాయి గౌస్ షేక్ బాబా పుల్లూరి రాము సోమటెంకి వెంకటేష్ గుడిసెల రాజశేఖర్ జంగంపల్లి సాగర్ కార్యకర్తలు, నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశిక్రిష్ణలకు కృతజ్ఞతలు



**మందమర్రి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** మందమర్రి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణలకు పట్టణ నేతకాని సంఘం నాయకులు బుధవారం హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. ఎన్నికల సమయంలో నేతకాని కులస్తులను ఇచ్చిన హామీలను నెరవేర్చడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో నేతకానీ భవనానికి నిధులు కేటాయించడం, చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో స్థలం కేటాయింపు ఎంపీ నిధుల నుంచి యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దుర్గం నరేష్, దుర్గం స్వామి, దుర్గం గోపాల్, సోదరి తిరుపతి, దుర్గం వెంకటస్వామిలు ఎంపీ వంశీ కృష్ణను కలిసి శాలువాలతో సన్మానించారు.



# పర్యావరణ పరిరక్షణకు ముందడుగు

**AA ఎంటర్‌ప్రైజెస్ ద్వారా ఉచిత నాన్‌వోవెన్ బ్యాగుల పంపిణీ**

**బిపర్యావరణ హిత దృక్పథంతో ముందుకు సాగుతున్న యువ పారిశ్రామికవేత్త**

**నార్నూర్ ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహకంగా, నాన్‌వోవెన్ బ్యాగుల తయారీలో ప్రముఖ సంస్థ అయిన %ూూ% ఎంటర్‌ప్రైజెస్, గ్రామపంచాయతీలో బుధవారం వరసంత లో ఎంపీడీవో జవహర్లాల్ వ్యాపారులకు ఉచిత బ్యాగుల పంపిణీ చేశారు వందలాది నాన్‌వోవెన్ బ్యాగులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా, ప్లాస్టిక్ సంచుల వాడకం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సాయికుమార్ పంచాయతీ కార్యదర్శులు కొముర మొతిరం అనకా అవినివాస్



# బాసర మండల కేంద్రంలో NSUI ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వేణుగోపాలచారి

**బాసర ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర %చీూఖ×% నాయకులు సుద్ద గంగాప్రసాద్ ముధోల్ %చీూఖ×% నాయకులు శశిధర్ ల ఆహ్వానం మేరకు బాసర మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కి విచ్చేసిన మాజీ మంత్రి వేణుగోపాల చారి %చీూఖ×% ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు... కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి %చీూఖ×% నాయకులను ఉద్దేశించి మాట్లాడారు... విద్యార్థుల పక్షాన ఎన్ఎస్ యుఐ ఎప్పుడు పోరాడుతుందని విద్యార్థులకు అధికార పార్టీ హయాంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మేము ముందు ఉంటాం అని చెప్పి గర్వంగా చెప్పుకునే రోజులు వచ్చాయని ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి అన్నారు... ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ మాజీ సర్పంచి మమ్మయి రమేష్ .. సీనియర్ నాయకులు సంజీవరావు దేశముఖ.. టౌన్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ దేశాయ్... ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వాటర్ షెడ్ యాత్ర మొబైల్ వాహనం ప్రారంభం

### శివాలయంలో ప్రత్యేక పూజలు
### చెక్ డ్యాం నిర్మాణం కొరకు భూమి పూజ
### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** తలమడుగు మండలం ఝరి గ్రామం లో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 వాట ర్ షెడ్ పథకం లో భాగంగా వా టర్ షెడ్ యాత్ర మొబైల్ వా హనాన్ని ప్రారంభించి శివాల యం లో ప్రత్యేక పూజలు చేసి న అనంతరం చెక్ డ్యామ్ ని ర్మాణం కొరకు భూమి పూజ చేసి ఇందిరా పథకం కింద ఉపాధి పొందుతున్న వివిధ రకాల స్వయం ఉపాధి లో చేపడుతున్న వాటిని పరిశీ లిం చి ప్రధాన మంత్రి సందేశాన్ని విని, గ్రామస్తుల నుద్దేశించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ద్వా రా చేపడుతున్న వాటర్ షెడ్ యాత్ర జిల్లాలో రెండు మండ లాలు నార్నూర్, తలమడుగు మండలాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ఈ సందర్భంగా తల మడుగు మండలం లోని ఆరు గ్రామాల నుండి పల్సికే, డొర్లి, ఉమ్రి, కొత్తూర్, కప్పర దేవి, ఝరి గ్రామాలు ఎంపిక చేయ డం జరిగిందని, ఆరు గ్రామాల నుండి గ్రామస్తులు ఇక్కడికి రా వడం జరిగిందనీ అన్నారు. జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ గర్భ జలాలు అడుగంటి పో కుండా వాన నీటిని సంరక్షించి భూగర్భజలాలను పెంచడమే వాటర్ షెడ్ యాత్ర పథకం ము ఖ్య ఉద్దేశమని అన్నారు. ప ర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒ క్కరు కృషి చేయాలని, ఈ సం దర్భంగా నీటి సంరక్షణ ప్రాధా న్యత పై గ్రామంలో విద్యార్థ లు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగిందని అ న్నారు. ఎస్ ఎచ్ జి గ్రూప్ స భ్యులకు ఆరు గ్రామాల్లో 309 మందికి 50 వేల రూపాయల చొప్పున మంజూరు చేయడం జరిగిందనీ అన్నారు. వాతావ రణ సమతుల్యత నీటి సంర క్షణ మాత్రమే కాకుండా పర్యా వరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. మొ క్కలు నాటడం ద్వారా వాతా వరణ సమతుల్యత సాధించ వచ్చున్నారు. ప్రతి ఒక్కరు మొ క్కలు నాటి సంర క్షించాలన్నా రు. నీటి సంరక్షణ, ప్రాథమిక భూసారం పెంపొందించి వ్యవ సాయాన్ని మెరుగు పరిచే ల క్ష్యంగా వాటర్ షెడ్ ప్రాజెక్టుల ను ముందుకు తీసుకువెళ్లడం ఎంతో అవసరమన్నారు. మ హిళా సంఘాల గ్రూప్ లో లేని వారు తప్పకుండా గ్రూప్ లో చేరి లబ్ధి పొందాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్‌డీఓ రవీందర్, తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపిడిఓ, పటే ల్, మండల సమైఖ్య అధ్యక్షు రాలు ప్రమీల, తదితరులు పా ల్గొన్నారు.



## ఆర్జీయూకేటీ బాసరలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంచలన నిర్ణయం

### అదనపు భాద్యతలపై మూకుమ్మడి రాజీనామా

**బాసర ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బాసర తెలంగాణ ప్రభుత్వ జి.ఒ 21పై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, ఆర్జీయూకేటీ బాసరలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. అదనపు భాద్యతలను స్వీకరించలేమంటూ వారు ఉపకులపతి గారికి తమ మూకుమ్మడి రాజీనామా లేఖను సమర్పించారు. వారు స్పష్టం చేసినట్లు, గత కొన్ని సంవత్సరాలుగా టీచింగ్ తో పాటు పరిపాలనా బాధ్యతలు కూడా నిర్వర్తిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. అయినప్పటికీ, వారి సేవలకు గుర్తింపు లేకపోవడమే కాకుండా, క్రమబద్ధీకరణకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మేము న్యాయమైన డిమాండ్లను సంవత్సరాలుగా వినిపిస్తూనే ఉన్నాం. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ స్పందన శూన్యం. ఈ పరిస్థితుల్లో అదనపు భాద్యతలు నిర్వహించడం అన్యాయం. అందుకే ఈ రాజీనామా ఒక్కటే మాకు మిగిలిన మార్గం, అని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు.



## జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

### ఎంపీ గోడం నగేష్ ను కలిసిన బజార్ హత్నూర్ రైతులు నాయకులు

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 9** బజార్హత్నూర్ మండలంలో జొన్న పంట చేతికి రావడంతో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు బజార్హత్నూర్ మండలంలోని దాదాపు1500 వందల ఎకరాల్లో జొన్న పంట సాగయింది, పంట పూర్తి కాలం సమీపించడంతో రైతులకు పంట చేతికి వచ్చింది ఈ నైపథ్యంలో ప్రభుత్వం వెంటనే జొన్న కొనుగోలు సెంటర్ ను ఏర్పాటుచేసి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని బుధవారం రోజున రైతులు,నాయకులు కలిసి ఎంపీ గొడం నగేష్ ను కలిసి బజార్హత్నూర్ మండల కేంద్రంలో జొన్నల కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని రైతులు వినతి పత్రం అందజేశారు, ఎంపీ గోడం నగేష్,సానుకూలంగా స్పందించి, వెంటనే మార్కెట్ డిఎంతో మాట్లాడారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో, మల్లెపూల నరసయ్య మాజీ జెడ్పిటిసి, కొత్త శంకర్,మేకల వెంకన్న, ఇర్ల శివుడు, దుబ్బుల చంద్రశేఖర్, లక్కం శంకర్,మేకల లింగన్న, కె చంద్రశేఖర్,రైతులు పాల్గొన్నారు

## సదర్ మార్ట్ నీటి సరఫరా నిలిపివేయవద్దు

### రైతుల ధర్నా, రాస్తారోకో
### ఎమ్మెల్యే బొజ్జు హామీ తో విరమణ

**కడెం ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా కడెం మండలం లోని నచ్చన్ ఎల్లాపూర్ చౌర స్తా వద్ద సదర్మాట్ ఆయకట్టు రైతులు ధర్నా రాస్తారోకో నిర్వ హించారు. మండలంలోని లింగాపూర్,మాసాయిపేట్,ఎలగడప,నచ్చన్ ఎల్లాపూర్, సా రంగాపూర్,మల్లన్నపేట్,పాత మద్దిపడగ గ్రామాల రైతుల పంటలు చివరి దశకు వచ్చా యని సదర్మాట్ కాలువకు సా గునీటి విడుదల నిలిపివేయ వద్దని పంటలు ఎండిపోతాయ ని రైతులు ఆందోళన వ్యక్తం చే శారు. సదర్మాట్ కాలువకునీరు తక్కువగా వస్తున్నాయని నేటి తో నీటి విడుదల నిలిపివేస్తార ని రైతులు ఆవేదన వ్యక్తం చే శారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి, ఎమ్మా ర్వో ప్రభాకర్ ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడిన ఫలితం లేకపోగా ఎస్సై ఫోన్ నుండి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఫోన్ చేసి రైతులతో మాట్లా డించగా ఈనెల చివరి వరకు సాగునీటిని విడుదల చేస్తామ ని,అవసరముంటే మరో రెండు తడులకు అదనంగా నీటి విడు దలకు కృషి చేస్తామని ఎమ్మె ల్యే ఇచ్చిన హామీ మేరకు రై తులు ధర్నా విరమించారు.





## పరామర్శ

**బోథ్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** సోనాల మండలంలోని సాకేర గ్రామానికి చెందిన పాత్రికేయుడు దేవదాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు. దీంతో బుధవారం సోనాల మండల ఎంపీడీవో దుర్గం రాజేశ్వర్ బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతి తెలపడమే కాకుండా ధైర్యంగా ఉండాలని భరోసాని ఇచ్చారు. ఆయన వెంట ఆర్ ఐ శ్యాంసుందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న యువతి

**బోథ్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన బిట్లింగ్ నారాయణ కూతురు బిట్లింగు సుకన్య ఈనెల రెండున కోరమండలం సమీపంలో తన స్టడీ సర్టిఫికెట్స్ అయినా పదవ తరగతి ఒరిజినల్ మెమోను మార్గ మధ్యలో పోగొట్టుకున్నారు. దీంతో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఎవరికైనా సర్టిఫికెట్స్ లభించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించాలని కోరుతున్నారు. ఎవరికైనా దొరికినట్లైతే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 7981128689

# ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకే యాత్ర

**బోథ్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి)** గడిచిన 11 సంవత్సరాల నుండి భారత రాజ్యాంగంపై వివిధ రూపాలలో దాడి జరుగుతూ రాజ్యాంగ హక్కులు హరించే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చి గుత్తాధిపత్యం ప్రదర్శించాలని మానవ హక్కులను హరించి వేస్తుందని బుధవారం బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు అర్పించి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మోడీ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను, సంస్కరణల పేరిట చట్ట సవరణలు చేసి హక్కులను పొందకుండా ఉంచుతూ దేశాన్ని కులం పేరిట మతం పేరిట విభజించే విధంగా రాజకీయ ప్రేరేపిత ఉద్యమాలు చేస్తోందని దానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ మూల సూత్రాలను కాపాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి ఈ పాదయాత్ర చేస్తున్నామని, ఒకే దేశం ఒకే ఎన్నిక, ఒకే దేశం ఒకే చట్టం అని పేరుతో విభజన రాజకీయాలు చేస్తుందని ఎద్దేవా చేశారు రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, సంఘ్ పరివార్ విద్వేష రాజకీయాలను ప్రజలకు విడమర్చి చెబుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, షేక్ నాజర్ అహ్మద్ , చెట్ల ఉమేష్, షేక్ షాకీర్, సుద్దుల అరుణ్, గూడూరు వంశీ రెడ్డి, రవి, గంగారెడ్డి, వి రాజశేఖర్, బందారి గంగాధర్, అశోక్,తదితరులు పాల్గొన్నారు



## చరిత్రకెక్కని చరితార్థుడు

### రాంజీ గోండు

### ఆదివాసి పోరాటయోధుడికి ఘనమైన నివాళులు

**బోథ్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** సోనాల మండల కేంద్రంలో రాంజీ గోండును స్మరిస్తూ కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ నాయకులు సార్ మేడిలు గ్రామ పటేన్లు కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చరిత్ర పుటల్లోకి ఎక్కని చరితార్తుడు రాంజీ గోండు పోరాటం ఆసామాన్యం అలసట లేని అలసిపోని వీరుడు హక్కుల కోసం వలస పాలకులతో రాజీలేని పోరాటం చేసిన గొప్ప గోండు వీరుడని ఆయన పోరాట పటిమను కొనియాడారు. అలాగే జల్ జంగల్ జమీన్ కోసం బ్రిటిష్ ప్రభుత్వాన్ని సాయుధ పోరాటం తో ఎదిరించిన మర్చిపోలే రాంజీ గోండు అని పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని వారి నిరంకుశ నిర్బంధాలకు వ్యతిరేకంగా ఆదివాసులను ఏకం చేసి హక్కుల కోసం ఆత్మాభిమానం కోసం గిరిజన సంస్కృతలను ఏకం చేస్తూ గిరిజన వీరులను ఏకం చేస్తూ పోరాటం సాగించిన రాంజీ గోండు గారిని బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధించి వేయి ఊడల మర్రి కి 1000 మంది ఆదివాసులకు ఉరి తీయడం జరిగింది. బ్రిటిష్ వారి తూటాలకు నేలకొరిగిన రాంజీ గోండు ఆదివాసుల హృదయాలలో తిరస్తాయిగా నిలిచారని ఆదివాసులు కొనియాడారు. అతనికి హృదయపూర్వక నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ఆత్రం చైతు,కోవ మురళి, గోవిందరావు, రాయి సీడం ఇసురు, బందు జాకేష్, కాంగ్రెస్ శ్రేణులైన గాజుల పోతన్న,శ్రీధర్, బిజ్జూరి గంగారెడ్డి, కసిరే పోతన్న, చిలుకూరి నరేందర్, అమృత రావు పాటిల్ మారిశెట్టి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా పేద ఇంట్లో భోజనాన్ని స్వీకరించిన మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి

**బాసర ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని రవీంద్రాపూర్ కాలనీలో గల సంతోష్ ఇంట్లో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి సన్నబియ్యం భోజనాన్ని ఆరగించి ప్రజలకు వివరాలు అడిగి తెలుసుకున్నారు... ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రతిపక్ష పార్టీలు లేని పోనీ ఆరోపణలు చేసి ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ బాసర మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేలమ్మ తల్లికి తొలి పూజ



**బాసర ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలో బుధవారం నేలమ్మ తల్లికి తొలి పూజ నిర్వహించారు రైతన్నలు భూత ల్లిని తమ తల్లిగా భావించి ప్రతి సంవత్సరం ఉగాది అనంతరం నేల్లమ్మ తల్లికి తొలి పూజలు నిర్వహిస్తారు ఈ పూజను రై తులు పిల్లాపాపలతో ఘనంగా నిర్వహించుకుంటారు తమ పంట పొలాలకు వెళ్లి భూతల్లికి పూజలు నిర్వహించి తమ పంట పొలాలలో భోజనాలు చేసి ఆనందంగా గడుపుతారు తమ పంటలు సమృద్ధిగా పండాలని భూతల్లికి పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు

# ఘనంగా NSUI 54వ ఆవిర్భవ వేడుకలు నిర్వహించిన జంగం శశిధర్ నిర్మల్ జిల్లా నాయకులు

**బాసర ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** బాసర ఎన్ ఎస్ వి ఐ 54వ ఆవిర్భవ దినోత్సవాన్ని నిర్మల్ జిల్లా %చీూఖ×% నాయకులు జంగం శశిధర్ బాసర మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జంగం శశిధర్ మరియు వారి బృందం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు అలాగే పాఠశాల సిబ్బందితో కలిసి పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జంగం శశిధర్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ 55వ ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది ఈ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువత సమాజం లో మార్పు తీసుకురావాలని అన్నారు అలాగే విద్యారంగంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరినికి ఎల్లప్పుడూ ముందుంటుందని, నిరుద్యోగ సమస్యలు ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం జంగం శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుడ్డోళ్ల సాయి, ఎర్రం అఖిల్, సజ్జాద్, తోఫిక్ అర్సలాన్, మౌలా, అన్సార్, మరియు బాసర కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ గారు,ఆత్మ రామ్ మరియు బాసర ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# మహిళల భద్రతకై షీ టీం బృందాలు



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు, చిన్నారులు ఎలాంటి భ యాందోళనలు లేకుండా, ఎ లాంటి సమస్యలు ఉన్నా ఆది లాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. బుధవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యా లయం లో షీ టీం బృందంచే సమీక్ష సమావేశం నిర్వహించి న జిల్లా ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇదివరకే ఉన్న షీ టీం బృందాన్ని ప్రస్తు తం మరింత పటిష్టంగా ఏర్పా టు చేసి, సిబ్బందిని మరింత కేటాయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మహిళ లు విద్యార్థిని, విద్యార్థులు క ళాశాల లో ,పాఠశాలలందు ఎ లాంటి వేధింపులకు గురైన వెం టనే ఆదిలాబాద్ షీ టీం ను సంప్రదించాలని సూచించారు. సంప్రదించవలసిన నెంబర్ 8712659953 . అదే వి ధంగా మహిళలు ముఖ్యంగా ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా వేధింపులకు గురై నట్ల యితే, లేదా పని ప్రదేశాలలో అధికారులచే వేధింపులకు గు రైనట్లు అయిన ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించా లని తెలిపారు. ప్రస్తుత ఆదిలా బాద్ షీ టీం బృందం నిరంత రం కళాశాలలో పాఠశాలలను సందర్శిస్తూ బాలికలపై జరుగు నేరాలపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తూ చైతన్య ప రిచడం జరుగుతుందని తెలి పారు. ముఖ్యంగా విద్యార్థుల కు ఈవ్ టీజింగ్ జరిగిన వెంట నే జిల్లా పోలీసు యంత్రాంగం మాత్రమే తగు చర్యలను తీసు కుంటుందని సూచించారు.

# పేకాట స్థావరంపై దాడి

### ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్

### ఏడుగురు అరెస్ట్, ఒకటో పట్ట ణ పోలీస్ స్టేషన్లో కేసు నమో దు

### రూ 2620 నగదు, ఒక బైక్, 9 మొబైల్ ఫోన్లు, పేకాట ముక్క లు స్వాధీనం




**ఆదిలాబాద్ టౌన్, ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి న గర్ లో సిసిఎస్ ఇన్స్పెక్టర్ చం ద్రశేఖర్ కు వచ్చిన విశ్వసనీ య సమాచారం మేరకు దాడి చేయగా పేకాట ఆడుతూ ఏ డుగురు వ్యక్తులు పట్టబడ్డారని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. వీరి వద్దనుండి రూ 2620 నగ దు, ఒక బైక్, 9 మొబైల్ ఫోన్లు, పేకాటముక్కలు స్వాధీనం చే సుకొని ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు న మోదు చేయడం తెలిపారు.

**వారి వివరాలు**

సయ్యద్ అఫ్సర్ %ం/శీ% సయ్యద్ భాష, షేక్ షకీల్ %ం/శీ% సాబీర్, రహీం ఖాన్,ఎండి వాజిద్ అ హ్మద్ %ం/శీ% నజీర్ అహ్మద్,షేక్ వసీం %ం/శీ% ఇక్బాల్,సలాం బిన్ ముబారక్ %ం/శీ% ముబారక్, షేక్ శభాజ్ %ం/శీ% బాబు లను అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ట్లు చెప్పారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి వేణుగోపాల చారి మార్కెట్ కమిటీ చైర్మన్

### రైతులందరూ సద్వినియోగం చేసుకోండి మాజీ సర్పంచ్ లక్ష్మణరావు

**బాసర ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసరలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.. అరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మకుండా ప్రభుత్వానికి అమ్మి సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ లక్ష్మణరావు బాసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమ్మయిరమేష్ అన్నారు.. మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి బైంసా ఆర్డీవో, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, బాసర మండల తహసిల్దార్ పవన్ చంద్ర , పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ లతో కలసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు..



## ఎస్‌ఎచ్‌జి సంఘాల పుస్తకాల

# ఆడిట్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

### డిఆర్‌డిఎ ఎడిషనల్ ఏపీ డి గోవిందరావు



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** సహాయక సహాయక సంఘాల ఆడిట్ పుస్తకాలు ఆడిట్ నిర్వా హణ చాలా పకడ్బందీగా నిర్వహించాలని డి ఆర్ డి ఏ అడి షనల్ ఏపీడి గోవిందరావు అంతర్గత ఆడిట్ సి ఆర్ పి ల ను కోరారు. సంఘాల పుస్తక ఆడిట్ నిర్వహణ సిఆర్పిలకు మొదటి రోజు శిక్షణలో భాగం గా బుధవారం జిల్లా కేంద్రంలో ని టీటీడీసీలో అంతర్గత ఆడి ట్ సిఆర్పి కోసం ఎంపికై శిక్షణ కోసం హాజరైన సిఆర్పిల ను ఉద్దేశించి డిఆర్డిఏ అడిషనల్ ఏపిడి జాదవ్ గోవిందరావు మాట్లాడుతూ ప్రతి సంఘంలో జరిగిన లావాదేవీలను క్షుణం గా ఒకటికి రెండుసార్లు పరిశీ లించి సంఘంలో జరిగిన పూర్తి లావాదేవీలను చాలా పకడ్బం దీగా ఆడిట్ నిర్వహించాలని సిఆర్పిలను కోరారు. ప్రతి స్వ యం సహాయక సంఘానికి పంచ సూత్రాలు అంటే ఏంటిది, మనిషి బ్రతకడానికి గుండె ఎం త అవసరమో సంఘం బతికి ఉన్నది ఒక సంఘం మంచి సం ఘముగా గుర్తింపు పొందా లంటే ఆ సంఘానికి పంచ సూ త్రాలు కచ్చితంగా తెలిసి ఉం డాలని, తెలియని సంఘాలకు పంచ సూత్రాలు తెలియజేయా లని అన్నారు. పంచ సూత్రా లంటే ప్రతినెలా క్రమం తప్ప కుండా సంఘం సమావేశం నిర్వహించడం, ప్రతి నెల పొ దుపులు చేయడము బ్యాంక్ అంతర్గత అప్పులు వసూలు చేయడం,బ్యాంక్ అంతర్గత అ ప్పులు తిరిగి సంఘంలో అవ సరమున్న సభ్యులకు అప్పు ఇవ్వడం, సమావేశంలోనే పు స్తక నిర్వహణ ఉన్న వాటినే పంచ సూత్రాలని అంటారని అన్నారు. ప్రతి సంఘం సభ్యులకు బ్యాంకు నుంచి తీసు కుంటున్న అప్పులను ఏ విధం గా కట్టాలి, ఎలా కట్టాలి, పొదు పు రిసిప్ట్ ఎలా రాయాలి, లోన్ రిసిప్ట్ ఎలా రాయాలి, డబ్బు లు లేపుకొని రిసిప్ట్ ఎలా రా యాలి, వాటిపైన వారికి అవ గాహన కల్పించాలని అన్నా రు. ఇష్టపడి కష్టపడి పనిచేసే ఆడిట్ సి ఆర్ పి లకి రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్రస్థాయిలో సి ఆర్ పి గా ఎదిగితే ఇతర రా ష్ట్రాలలో సిఆర్పిలుగా పని చే యడానికి వెళ్తే కనీసం నెలకు 30 నుంచి 40 వేల రూపాయ లు వేతనం పొందవచ్చు అని అన్నారు. చదువుకున్న ప్రతి విద్య ఏనాటికే వృధా పోదని, ఏదో ఒక రోజు నేర్చుకున్న వి ద్య మన జీవనపాలికి తప్ప కుండాఉపయోగపడుతుందని అన్నారు. ఫైనాన్స్ డిపివం బా దావత్ నరేందర్ మాట్లాడుతూ ఆడిట్ సిఆర్పి గా పని చేస్తే రా బోయే రోజులలో ఐబి లో సి ఆర్పి గా ఎస్వీబీ గా ఇతర సీ ఆర్పీలుగా పనిచేయడానికి ఈ శిక్షణ చాలా ఉపయోగపడు తుందని ప్రతి ఒక్కరూ ఈ శిక్ష ణ కార్యక్రమంలో చెప్తున్న ప్రతి అంశాన్ని సక్రమంగా విని ఈ శిక్షననీ సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. బుధవారం జరిగిన శిక్షణలో బ్యాంకు లా వాదేవీలు అంటే ఏంటిది, పొ దుపులు సంఘాలు జరిగే లా వాదేవీలు ఎన్ని రకాలు ఉంటా యి, గ్రామ సంఘాల నుంచి ఎ లా అప్పు తీసుకుంటారు, మం డల సమాక్య నుంచి ఎలా అ ప్పు తీసుకుంటారు ఏ విధంగా సంఘ సభ్యులకు అందజేస్తా రు, తిరిగి సంఘ సభ్యులు కట్టి న డబ్బులు ఏవిధంగా గ్రామ సంఘం, గ్రామ సంఘం నుంచి మండల సమాఖ్యకు ఏ విధం గా చెల్లిస్తారు అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఇందులో ఆడి ట్ సిఆర్పిలు, సిబిఓ ఆర్డిటర్లు, అద్యల గంగాధర్, నాలం శ్రీని వాస్ రాజేందర్, 17 మండలా ల నుంచి శిక్షణకు ఆడిట్ సి ఆర్పిలు హాజరయ్యారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా

### పలు ఆశ్రమ పాఠశాలల్లో అకస్మిక తనిఖీ

### మెనూ ప్రకారం భోజనం ఇవ్వ ని వార్డెన్ లకు, విధులకు గై ర్హా జర్ అయిన ఉపాధ్యాయుల కు షోకాజు నోటీసులు

### విధులకు ఎగనామం పెట్టిన ఉపాధ్యాయులపై ఆగ్రహం



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాల ని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించా రు. బుధవారం రెబ్బేన మండ ల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల (బాలురు)గోలేటి, ఆశ్రమ పాఠ శాల (బాలురు) ఆసిఫాబాద్ పిఓ ఆకస్మికంగా సందర్శించా రు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధి కారులను వివరాలు అడిగి తె లుసుకున్నారు. ఈ సందర్భం గా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకా రం పోషక విలువలు గల ఆహా రాన్ని అందించాలని సూచిం చారు. సబ్జెక్టుల వారీగా విద్యా ర్థులకు అర్థమయ్యే రీతిలో వి ద్యాబోధన చేయాలనీ అన్నా రు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త గా ఉండేలా చూడాలని సూ చించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరు గుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగి న జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదిం చారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్న లు అడిగి తెలుసుకున్నారు. ప్ర తి విద్యార్థికి చదవడం, రాయ డం తప్పనిసరిగా రావాలని ఉ పాధ్యాయులకు సూచించారు. ఆశ్రమ పాఠశాల (బాలురు) గోలేటి లో ఆరో ప్లాంట్ పనిచే యందున పిల్లలు బోర్వెల్ నీ ళ్లు తాగడం పై ఆరా తీశారు. అలాగే మెనూ సక్రమంగా పా టించకపోవడంపై ఆగ్రహించా రు గత మంగళవారం రోజున బ్రేక్ ఫాస్ట్ స్నాక్స్, నిన్న మజ్జిగ అందించకపోవడం శానిటేషన్ సక్రమంగా లేనందున ప్రధానో పాధ్యాయుడు రవీందర్ వార్డెన్ మోహన్ దాస్ సోకాజు నోటీసు జారీ చేశారు. ఆశ్రమ పాఠశాల (బాలురు) ఆసిఫాబాద్ లో బుదవారం మెనూ ప్రకారం వె జ్ బిర్యానీ పెట్టాల్సింది ఉన్న పెట్టనందున, రెండు నెలల నుండి ఆరో ప్లాంట్ పని చేయ కపోవడం తమ దృష్టికి తీసుకు రాకపోవడంపై, ఎలాంటి అను మతి లేకుండా విధులకు గై ర్హా జర్ అయినందున ఆర్ రాజేశ్వ ర్ ఎస్ ఎ హిందీ షో కాజు నో టీసు జారీ చేశారు. బుధవారం వార్డెన్, డిప్యూటీ వార్డెన్, స్టాఫ్ సమయానికి అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహించారు. కార్యక్రమాలలో పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారం పక్షం రోజులు పోషన్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** పోషణ్ అభియాన్ పోషణ ప క్షం 2025 లో భాగంగా మహి ళా శిశు సంక్షేమ శాఖ ఆద్వ ర్యంలో నిర్వహిస్తున్న కార్యక్ర మంలో భాగంగా పోషణ పక్షం ఏప్రిల్ 8 నుండి 22 వ వరకు నిర్వహించడం జరుగుతుంద నీ,15 రోజుల పాటు నిర్వహిం చే ఈ కార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం రోజువారీగా కార్యక్ర మాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషణ పక్షం 202 5 పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ పో షకాహారం అందించే దిశగా పో షణ పక్షం 2025 పోషన్ అభి యాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏప్రిల్ 08 నుంచి 22 వరకు ని ర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజ యవంతం చేయాలని అన్నా రు. పోషణ్ సాంకేతికత సంప్ర దాయాల సమ్మేళనంతో పిల్ల లు మహిళలకు ఆరోగ్యకర మైన, పోషకాహారాన్ని అందిం చే లక్ష్యంతో పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకుండా చేసి, సరైన పోషణ తో ఆరోగ్య తె లంగాణ గా తీర్చిదిద్దేలా అంద రూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఏప్రిల్ 8 నుండి 22 వరకు షెడ్యూల్ ప్రకారం కార్య క్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, అంగన్ వాడి, సూపర్ వైజర్ లు ప్రతి ఇంటిం టికి తిరిగి సామ్-మామ్ పిల్ల లను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాల, న్యూట్రిషన్ ఫుడ్ ఓఎస్ ఐ అవగాహన క ల్పించాలన్నారు. జిల్లాను అనీ మియా ముక్త్ గా తీర్చిదిద్దేలా ప్రతి జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో అని మియా పరీక్ష లు నిర్వహించాలన్నారు. జిల్లా లోని అన్ని గ్రామాల్లో ఆరోగ్యక రమైన జీవనశైలిని అందించే లా యోగా, వ్యాయామం వం టి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనంతరం పోషణ్ పక్షం గోడ ప్రతులను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో డి డబ్లు ఓ ఎఫ్ ఎ సి మిల్కా, సం బంధిత అధికారులు, ఐసీడీ ఎస్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.



# పాండవపూర్‌లో హనుమాన్ భక్తుల ర్యాలీ

**కడెం ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా కడెం మండలం లోని పాండవపూర్ లో హను మాన్ భక్తులు పెద్ద ఎత్తున ర్యా లీ నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ నుండి పెద్దూర్ టెంపు ల్ వరకు బజరంగ్ ధల్ ఆధ్వ ర్యంలో శ్రీరాముని, హనుమాన్ విగ్రహాలతో హనుమాన్ స్వా ములు, భక్తులు,యువకులు బుదవారం ఉదయం 11 గంట ల ప్రాంతంలో వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ నిర్వహించారు. మహిళల మంగళ హారతులతో డీజే హనుమాన్ పాటల మధ్య కడెం మండల హిందూ బంధువులు, హను మాన్ దీక్ష పరులు యువకులు భారీ సంఖ్యలో నృత్యాలు చే స్తూ శ్రీరాముని నామస్మరణతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ యాత్ర తో కడెం మండలంలోని ప్రధాన రహదా రులు కాషాయ మయంగా మా రాయి. ఈ ర్యాలీలో బిజెపి జి ల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చా ర్జ్ జాన్సన్ నాయక్, యాత్ర వ్య వస్థాపక అధ్యక్షులు రవీందర్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు హనుమాన్ భక్తులు యువకు లు భారీ సంఖ్యలో పాల్గొన్నా రు.



# ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద 1.25 కిలోల గంజాయి పట్టివేత

### ముగ్గురు అరేస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఓ బైక్ పై ము గ్గురు వ్యక్తులు గంజాయి తర లిస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకున్నారు.ఉట్నూరు ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచా రం మెరకు ముగ్గురు వ్యక్తులు ఒక పల్సర్ బైక్ పైన గంజాయి తొ వస్తున్నారన్న సమాచారం మేరకు ఉట్నూర్ %శ% రోడ్ వద్ద గల హారి నాయక్ పాత పెట్రోల్ బంకు వద్ద ముగ్గురు వ్యక్తుల ను పట్టుకొని వారిని తనిఖీ చే యగా వారి వద్ద సుమారు 1.120 గ్రాముల (1.25 %నెస్త్ర%)ల గంజాయి లభించిందని, తెలి పారు.వారిని విచారించగా వా రు అదిలాబాద్ రూరల్ మం డలం అశోద గ్రామం నుండి జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలనీకి వెళు తున్నారు. గంజాయి తొ పాటు అశోద గ్రా మంలో గంజాయి ఇచ్చిన వ్యక్తి నీ, రాయికల్ మండల నికి చెం దిన ఇద్దరు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకోవడం జరి గిందని, వారి బైక్ ను కూడా స్వాదీనం చేసుకోడం జరిగింద ని తెలిపారు.కొమ్ర రాహు అశో ధ గ్రామం, అదిలాబాద్ రూరల్ మండలం, మెండే అనిల్ , రా యికల్ మండలం, జగిత్యాల జిల్లా, తురగ గౌతం రాయికల్ మండలం, జగిత్యాల జిల్లా లను అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ట్లు తెలిపారు.

# ఆంగ్లేయులను ఎదురించి పోరాడిన గోండు వీరుడు "రాంజీ గోండు"

### ఘణంగా 166 వ వర్ధంతి

### ఘన నివాళులు అర్పించిన ఆదివాసి గిరిజనులు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 9, (ప్రజా జ్యోతి)** ఆంగ్లేయుల ను ఎదురించి పోరాడి అమరుడైన గోండు వీరుడు రాంజీ గోండు 166 వ వర్ధంతి ని ఆదివాసి గిరిజను లు బుధవారం ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో ఘనంగా జ రుపుకున్నారు. ఆయన విగ్రహా లకు, చిత్ర పటాలకు పూలమా లలు వేసి ఘనంగా నివా ళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆ ది వాసి గిరిజనుల హక్కుల కో సం, ఆత్మ గౌరవం కోసం పోరా డి, దేశ స్వాతంత్ర్యోద్యమంలో చేసిన సహాసాలు, పోరాట ప టిమ ను కొనియాడారు. ఆయ న బాటలో ప్రతీ ఒక్కరూ నడు చు కోవాలని పిలుపునిచ్చారు.

### ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం ముందు ఉ న్న రాంజీ విగ్రహానికి పూల మా లలు వేసి పిడిఎస్ యు నాయ కులు ఘణంగా నివాళు లర్పిం చారు.ఈ సందర్భంగా పిడి ఎ స్ యు జిల్లా అధ్యక్షులుసిడాం సాయి కుమార్ మాట్లాడుతూ నిర్మల నగరమున నీచ నిజాం తో రాంజి గోండు నాడు రణ మొనర్చి వేయి మంది యురిని వేయబడిరిచట వినుర భారతీ య వీర చరిత అంటూ కొని యాడారు. సహ్యాద్రి పర్వత శ్రే ణుల నడుమ కోటబురుజుల తో, 13 గొలుసుకట్టు చెరువు లతో, పచ్చని అడవులతో అల రారే ప్రాంతం నిర్మల్ నగరం అని,ఇప్పుడది ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కొయ్యబొమ్మల నిల యం కూడా అని అన్నారు. కేవలం కోట బురుజులు, కొ య్యబొమ్మలే కాదు భారత స్వతంత్రం సంగ్రామ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించ బడ్డ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రా మంలో పాల్గొని వేయి మంది వనవాసీ వీరులను అందించిన నగరం కూడా ఈ నిర్మల్ నగర మే నని అన్నారు.ఈ వనవాసీ వీరుల నాయకుడే మన రాంజీ గోండు అని,కొండల్లో, గుట్టల్లో అడవుల్లో ఉండేవారు కూడా దేశమాత స్వేచ్ఛ కోసం తిరుగు బాటు చేసి తమ దేహాన్ని ఆ హుతిచ్చారని ఋజువు చేసిన ఉదంతానికి ప్రత్యక్ష సాక్షి వేయి ఉరుల మర్రి చెట్టు అన్నారు. వందల ఏళ్ళ కిందటే ఇక్కడి బిడ్డలకు పోరాట పాఠాలు నే ర్పిన వీరుడు రాంజీగోండు 1857లో ఉత్తర భారతంలో ప్రారంభమైన ప్రథమ స్వాతం త్ర్య సంగ్రామాన్ని ఈ నేలన నడిపిన గోండు వీరుడే రాంజీ గోండు అని చెప్పారు. ఈ వీరు ని నాయకత్వంలోనే ఏక కాలం లో అటు ఆంగ్లేయులు, ఇటు స్థానిక నైజాం పాలకులతో పో రాటం కొనసాగిందని, చెల్లా చె దురుగా చెట్టుకొకరు, పుట్ట కొక రుగా ఉన్న ఈ పూర్వ ఆదిలా బాదు ప్రాంత వనవాసులంద రినీ ఏకం చేసి బ్రిటిష్ కలెక్టరు నివాసప్రాంతమైన నిర్మల్ నగ రాన్నే తన యుద్ధభూమిగా ఎం చుకున్న ధీరుడు రాంజీగోండు అని పేర్కొన్నారు. ఈవీరుని నేతృత్వంలో పనిచేసిన వన వీరులను రోహిల్లాలు అంటా రని, ఈరోహిల్లాల పోరాటానికి చరిత్రకారులు మన చరిత్రకారు లు అసలు స్థానం కల్పించలే దని వాపోయారు. మధ్యభార తంలోని మహారాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాల్లో నివసించే అనేకమంది గిరిజన తెగల సమూహాల్లో గోం డ్వానా రాజ్యం బ్రిటిష్ పాలకు ల రాక పూర్వమే ఏర్పడి ఉన్న దని, గోండుల పాలన క్రీ.శ 1240-1750 వరకు సుమారు 5 శతాబ్దాలపాటు కొనసా గిం దని పేర్కొన్నారు. 9 మంది గోం డు రాజులలో చివరివాడైన నీ ల్కంఠ్‌షా (క్రీ.శ 1735- 49)ని మరాఠీలు బంధించి చంద్రాపూ ర్‌ను ఆక్ర మించుకున్నారని, దీంతో గోండ్వానా ప్రాంతం మ రాఠీల ఆధీనమైనా, వారు బ్రి టిష్ వారికి తలొగ్గి గోండ్వానా ను తెల్ల దొరలకు అప్పగించా రని, దీంతో గోండుల పాలన అంతమై, ఆంగ్లేయుల, నైజాం పాలన ఆరంభమైందని, వీరి పీడనకు వ్యతిరేకంగా గిరిజను ల తిరుగుబాటు మొదలైందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా లోని రాంజీ గోండు 1860 ప్రాం తంలో నాటి జనగాం (అసిఫా బాద్) కేంద్రంగా చేసుకుని బ్రిటి ష్ సైన్యాలను ధీటుగా ఎదు ర్కొన్న తొలి గిరిజన పోరాట యోధుడు అని అన్నారు. బ్రిటి ష్ సైన్యంతో ఎదురొడ్డి ఝాన్సీ లక్ష్మిబాయి వీరమరణం పొం దిన తర్వాత నానాసాహెబ్, తాంతియాతోపే, రావు సాహె బ్‌లు తమ బలగాలతో విడిపో యారని, తాంతియా అనుచ రులైన రోహిల్లా సిపాయిలు పెద్ద సంఖ్యలో మహా రాష్ట్రలో ని ఔరంగాబాద్, బీదర్, పర్బ నీ, ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబా ద్ జిల్లాలోకి ప్రవేశించారని, వీ రు అజంతా, బస్మత్, లాథూర్, మఖ్తల్, నిర్మల్ లను పోరాట కేంద్రాలుగా చేసుకున్నారని, వీరి నేతగా ప్రకటించుకున్న రం గారావు నిజాం ప్రభుత్వాన్ని ప డగొట్టి, బ్రిటిష్ వాళ్లను తరిమే యాలనే పోరాటానికి పూను కున్నాడని, సైనిక బలగాల శిక్ష ణలో ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసే క్రమంలో బ్రిటిష్ సైన్యానికి ప ట్టుబడ్డాడని, యావజ్జీ వశిక్ష అ నుభవిస్తూ అండమాన్ జైలు లో 1860 లో మరణించాడని అన్నారు.ఆ తర్వాత రాంజీ నేతృత్వంలో పోరాటం మరిం త తీవ్రమైందని అన్నారు. రో హిల్లాల పోరాటం ప్రధానంగా అసిఫాబాద్ తాలూకా నిర్మల్ కేంద్రంగా జరిగిందని, అది ప్రధానంగా గోండులు, కోలా ము, కోయ తెగల గిరిజనుల ప్రాంతం అని, రాంజీగోండ్ సార థ్యంలో తిరుగుబాటు ఉధృతం గా మారిందని అన్నారు. ఈ



తిరుగుబాటు తుది కీలక ఘ ట్టం 1860 మార్చి ఏప్రిల్ లో జరిగిందని అన్నారు. బానిస బతుకులు వెళ్లదీస్తున్న గోండు గిరిజనులు వెట్టికి ప్రతిఫలం ఆ శించడాన్ని తెల్లదొరలు వారి తాబేదారు నైజాం నవాబు స హిం చలేకపోయారని, ఆదిలా బాద్ ఏజెన్సీ ప్రాంతాలు బ్రిటిష్ వారి దౌర్జన్యంతో అల్ల కల్లో లం గా మారాయని అన్నారు. రాం జీ నాయకత్వంలో వెయ్యి మం ది రోహిల్లాలు, గోండులు కలసి నిర్మల్ సమీపంలోని కొండలను కేంద్రంగా చేసుకుని బ్రిటిష్ పా లకులను ముప్పుతిప్పలు పె ట్టారని, నిర్మల్ కలెక్టర్ ఆధ్వ ర్యంలో నిజాం బలగాలు వారి పై దాడులు చేశాయని, ఆధుని క ఆయుధాల ముందు, బ్రిటి షు వారి కుటిల యుక్తుల ముం దు ఆదివాసులు నిలవలేకపో యారని అన్నారు. తెగించి పో రాడుతున్న ఆది వాసులను వె నకనుండి నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపారని, కడదాకా పోరాడిన రాంజీగోండుతో సహా వెయ్యి మందిని పట్టుకుని నిర్మల్ ఎల్ల పెల్లి మార్గంలో ఉన్న మర్రి చె ట్టుకు 1860 ఏప్రిల్ 9న ఉరితీ శారని అన్నారు. ఆ మర్రి చెట్టే వెయ్యి ఉరుల మర్రిచెట్టు గా ప్ర సిద్ధి చెందిందని, ఇలాంటి ఘ టనలు దేశ చరిత్రలో జరిగిన దాఖలాలు లేవు అని, ఒకేసారి ఒకేచెట్టుకు వెయ్యి మందిని ఉ రితీసిన ఘటన చరిత్ర పుటల్లో లేకపోవడం గమనార్హం. కానీ మాతృభూమి కోసం చిరున వ్వులతో ఉరికొయ్యలను ము ద్దాడిన ఆ వీరుల స్ఫూర్తి త ర్వాతి తరం స్వతంత్ర యోధు లకు ప్రేరణగా నిలచిందని అ న్నారు.తెల్లదొరల దురాగతా లకు చిహ్నంగా నిలిచిన ఆ మ ర్రిచెట్టు తర్వాతి కాలంలో అం టే 1995లో వచ్చిన పెద్ద వడగ ళ్ల వానకు నేలకు ఒరిగిందని, ఆ తర్వాత అప్పటి భా జ పా నాయకులు సీ.హెచ్. విద్యా సాగర్ రావు నేతృత్వంలో అదే ప్రదేశంలో మర్రి మొక్క నాటి తే కొందరు ముస్లిం దురాక్రమ ణ దారులు ఈ స్థలం మాది అంటూ మొక్కను తొలగించా రని అన్నారు. ఆ స్థలానికి దగ్గ రలోనే రోడ్డుపై తర్వాత కాలం లో ఒక స్థూపం పెట్టారని, అదే విధంగా నిర్మల్ నగరంలో గొలు సుల ధర్వాజ ప్రాంతంలో ఆ మహనీయుని విగ్రహం పెట్టా రని కానీ ఆవిగ్రహం ప్రాంతం మందుబాబుల నిలయంగా, చె త్త చెదారం తో ఆ మహనీయు ని అవ మానించెలా ఉందని, రాంజీగోండ్ నాయకత్వంలో సాగిన వీరోచిత పోరాటాన్ని చ రిత్రకారులు నిర్లక్ష్యం చేశారని, తెలంగాణ పోరాట మూలాల ను వెతుక్కుంటూ తనదైన చరి త్రను పునర్నిర్మించుకుంటున్న తరుణంలో రాంజీ చరిత్రను వె లుగులోకి తేవాలని, రాంజీ గోండ్ పోరాటాన్ని, త్యాగాల్ని భావితరాలకు అందించాలని, అదే ఆవీరునికి మనమిచ్చే ఘ న నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొ డసం రాము, పేందూర్ తుకా రాం, సంతోష్, అశోక్ తది త రులు పాల్గొ న్నారు.

### మావల కొమరం భీమ్ కాలనీ లో......

మర్సుకొల రాంజీ గోండ్165 వ, వర్ధంతిని కొమరం భీమ్ కాలనీ లో తుడుం దెబ్బ మావల మం డల కమిటీ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించి విప్లవ జోహా ర్లు అర్పించారు. ఈ సందర్భం గా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీ నర్ గోడం గణేష్ మాట్లాడు తూ మర్సుకోల రాంజీ గోండ్ భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం అంటేనే సహజంగా స్ఫూర్తినిచ్చేది 1857 సిపాయి ల తిరుగుబాటు అని,ఆ పోరు లో తెలంగాణ నేల కూడా భాగ మైందని అన్నారు. అందులో నూ నిర్మల్ ప్రాంతం ప్రముఖం గా నిలిచిందని,ఇక్కడ జరిగిన ఓ మహత్తర ఘటన చరిత్ర పు టల్లో ఎక్కడా లిఖించక పోవ డం, లేకపోవడం శోచనీయం అన్నారు.భారత దేశ స్వాతం త్ర్యం కోసం బ్రిటిష్ వారితో పో రాటం చేసిన యోధుడురాంజీ గోండు సహా వెయ్యిమంది వీరు లను నిర్మల్ లో ఒకే మర్రిచెట్టు కు ఉరితీ యడం దేశ ప్రపంచ చరిత్రలోనే ఎక్కడా జరగని ఓ అతిపెద్ద ఘటన అని అలాంటి వీరుడైన రాంజీకి,



ఆ వెయ్యి మందికి ఇప్పటికీ గుర్తింపు ల భించలేదని అన్నారు. మర్సు కోల రాంజీ గోండ్ 1836%-%60 కాలంలో మధ్య భారతదేశంలో గోండ్వానా ప్రాంతంలో భాగమై న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఆదివాసీలకు మర్సుకోల రాంజీగోండు నాయకత్వం వ హించాడని అన్నారు. మహా రాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్, అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసించే అనేకమంది ఆది వా సి తెగల సమూహాలతో గోం డ్వానా రాజ్యం ఉండేదని,ఇది బ్రిటిష్ పాలకులు రాక పూర్వ మే ఏర్పడిందని, గోండుల పా లన సా.శ. 1240%-%1750 వర కు సుమారు 5శతాబ్దాలపాటు కొనసాగిందని అన్నారు. 9 మంది గోండు రాజులలో చివ రివాడైన నీల్‌కంఠ్ షా (సా.శ. 1735%-% 49) ని మరాఠీలు బం ధించి చంద్రా పూర్‌ను ఆక్రమిం చుకున్నారని,దీంతో గోండ్వానా ప్రాంతం మరాఠీల ఆధీన మైం ద ని, అనంతర కాలంలో ఈ ప్రాంతాన్ని ఆంగ్లేయులు దక్కిం చుకున్నారని, అప్పటి నుంచి గోండులపాలన అంతమై, ఆం గ్లేయులు, హైదరాబాద్ నైజాం పాలన ఆరంభమైందని, వీరి దౌర్జన్యాలు ఊర్లను దాటిరాంజీ నాయకత్వంలో వెయ్యిమంది రోహిల్లాలు, గోండులు కలిసి నిర్మల్ సమీపంలోని అడవు లు, కొండలు, చెరువులను ఆ ధారంగా చేసుకుని బ్రిటిష్, నైజాం పాలకులను ముప్పు తిప్పలు పెట్టి, గొలుసుకట్టు చెరువుల నీళ్లు తాగించారని అన్నారు. నిర్మల్ కలెక్టర్ హైద రాబాద్‌లోని రెసి డెంట్‌కు స మాచారం ఇచ్చాడని, అతను ఆదేశాల మేరకు కర్ణాటక ప్రాం తంలోని బల్లారిలో గల స్వదే శీ దళం కల్నల్ రాబర్ట్ ఆధ్వర్యం లో నిర్మల్ ప్రాంతానికి చేరుకుం దని, వారు ఆధునిక ఆయుధా లతో వచ్చినా రెండుసార్లు ఆది వాసీ వీరులు ఇక్కడి భౌగోళిక పరిస్థితులను ఆసరాగా చేసు కుని ఓడించారని, ఈ ప్రాంతం లో వీరిని ఓడించడం కష్టమని ఆనాటి పాలకులు దొంగ దెబ్బ తీసి, గోదావరినది సమీపం లో ని సోన్ ప్రాంతంలో రాంజీ గోం డుతో సహా వెయ్యి మందిని ప ట్టుకున్నారని, వారందరినీ ఈ డ్చుకుంటూ తీసుకువచ్చి, నిర్మ ల్ శివారులో ఉన్న ఊడలు ది గిన మహా మర్రి చెట్టుకు ఉరి తీ శారని, ఈఘటన 1860 ఏప్రి ల్ 9 న జరిగిందని అన్నారు. అలా వెయ్యి మందిని ఉరి తీ సినందునే ఆ మర్రిచెట్టు వెయ్యి ఉరుల మర్రిగా పేరొందిందని అ న్నారు. ఆచెట్టు 1995లో గాలి వానకు నేల కొరిగిందని, కొన్ని శతాబ్దాలుగా రాంజీ గోండ్ పో రాటాన్ని, వెయ్యిమంది అమ రుల త్యాగాల్ని ఏ పాలకుడూ గుర్తించలేదని, తెలంగాణ ఉ ద్యమం సమయంలో పలు సం ఘాల నాయకులు కలిసి నిర్మ ల్ పట్టణంలో చైన్ గేట్ వద్ద రాంజీగోండు విగ్రహం, వెయ్యి ఉరుల మర్రి సమీపంలో ఓ అ మరవీ-రుల స్థూపాన్ని నిర్మిం చారని, గతంలో నిర్మల్ లో రాంజీ గోండు పేరిట మ్యూజి యం, అమరుల స్మారకార్థం ఓ అ మరధామం నిర్మిస్తామని చె ప్పినా అమలుకు నోచుకోలేద ని, 2021 సెప్టెంబరు 17న తె లంగాణ విమోచన దినోత్సవా న్ని పురస్కరించుకుని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నిర్మల్ వచ్చారని, ఇక్కడి రాం జీ గోండు సహా వెయ్యిమంది అమరులకు నివాళులర్పించా రని, దీంతో రాంజీ సహా వెయ్యి మంది అమరుల ప్రాణత్యాగా ల చరిత్ర ఒక్కసారిగా దేశ వ్యా ప్తంగా చర్చనీయాంశమైంది కానీ ఇప్పటికీ వారి స్మారకార్థం ఎలాంటి నిర్మాణాలు చేపట్ట లేదని అన్నారు. చరిత్ర పుట ల్లో, పాఠ్యపుస్తకాల్లో ఎక్కడా.. వారికి చోటివ్వకపోవడం శోచ నియం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఈ స్పందించి మ-ర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి ప్రభుత్వం అధి కారికంగా జరపాలని, అదే వి ధంగా రాంజీ గోండ్ యొక్క చ రిత్రను పాఠ్యపుస్తకాలలో పొం దుపరచాలని, ఆదివాసుల త రపున, ఆదివాసి హక్కుల పో రాట సమితి తుడుందెబ్బ గా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఆ దివాసి పోరాట యోధుల చరి త్రను పాఠ్యపుస్తకాలలో పొం దుపరిచి ఆదివాసుల చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలియ జేస్తూ ముందు తరానికి అం దించే బాధ్యత ప్రభుత్వం పై ఉందని, ఆదివాసీ పోరాట యోధుల చరిత్రలను పాఠ్యపు స్త కాలు పొందు పరచాలని ఆ దివాసి హక్కుల పోరాట సమి తి తుడుందెబ్బ తరపున విజ్ఞ ప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోడం గణేశ్ రాష్ట్ర కో కన్వీనర్, వేట్టి మనోజ్ తుడుందెబ్బ జీ ల్లా ప్రదాన కార్యదర్శి,సలాం వ రుణ్ ఆదివాసి విద్యార్థిసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,గోడం రేణుక మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు,ఉయిక ఇంద్ర మహిళా సంఘం జిల్లా ఉపా ధ్యక్షురాలు, గేడం విష్ణు ఆది వాసి జిల్లా నాయకులు,అత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షు లు అదిలాబాద్, వేడ్మ ముకుం ద్ మండల అధ్యక్షులు మావ ల, ఆత్రం భుజంగరావు రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు, కుడిమేత జంగు సర్పంచ్, తోడషం ప్రకాష్, చిక్రం సోము, అడవి అనసూయ, వెడమ మాన్కు బాయి, మండల నా యకులు సిడాం ఆత్మారావు, కుంర గోవింద్, ఆదివాసీలు పాల్గొన్నారు.

### ఇచ్చోడ లో......

ఇచ్చోడ మండల కేంద్రంలోని కుంరం భీమ్ కాంప్లెక్స్ లో బుధ వారం బ్రిటీష్ వారితో వీరోచి తంగా పోరాటం చేసిన గోండ్ బెబ్బులి రాంజీ గొండ్ 165వ వ ర్ధంతిని ఘనంగా జరుపు కు న్నారు. రాంజీ గోండ్ చిత్ర ప టానికి పూల మాలలు వేసి ఘ నంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో ఆత్రం మ హేందర్ తుడుందెబ్బ డివిజన్ కార్యనిర్వహక అధ్యక్షులు, మురళి కృష్ణ, నాగేందర్, వెంక టేష్, మల్లేష్, శుభాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.